
# ఇదీ వర్క్‌షాపే!

## తిరుమలశ్రీ



జోగారావుకి తిక్కరేగింది. అందుక్కారణం అయిదేళ్ళుగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ చుట్టూ గడియారపు ముల్లులా ఆగకుండా తిరుగుతూ ఉన్నా ఇంతవరకూ ఇంటర్వ్యూకి ఒక్క కాల్ కూడా రాకపోవడమే!

ఇంగ్లీషు యూనివర్సిటీలో తెలుగు మీడియంలో ఎమ్.ఏ. చదువుకున్న జోగారావుకి ఉద్యోగం వస్తుందన్న ఆశ ఎక్స్ఛేంజి చుట్టూ ఫ్లడ్‌లైట్లు వేసి వెదికినా కనిపించలేదు. కోపం వచ్చి ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్‌తో గొడవ పెట్టుకున్నాడు. "ఈ ఎక్స్ఛేంజ్ ఉన్నది నీ లాంటి అధికారుల్ని పోషించడానికే తప్ప నా లాంటి నిరుద్యోగులకు దారి చూపడానికి కాదు. మిమ్మల్ని నమ్ముకుని జీవితకాలం వృథా చేసుకునేదానికంటే చిన్నదో పెద్దదో స్వయం ఉపాధి బెటర్'' అంటూ మండిపడ్డాడు.

అనుభవజ్ఞుడైన మరో అధికారి ఓ బోసినవ్వు నవ్వి, "పొరపాటు! ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ నీకు ఎంప్లాయ్‌మెంట్ ఇప్పించ లేక పోవచ్చును. కాని అంతకంటే ఎక్కువ మేలే చేస్తోంది'' అన్నాడు.

జోగారావు ఆశ్చర్యపోతే, ఇలా వివరించాడతను. "అయిదేళ్ళ క్రితం నువ్విక్కడ నమోదుచేశావు. అప్పట్నుంచీ విక్రమార్కుడిలా ఈ ఎక్స్ఛేంజ్ చుట్టూ ఓపిగ్గా చక్కర్లు కొడుతూనే ఉన్నావు. అంటే అర్థమేమిటి? నీలో సహనం పెరిగిందన్న మాట. రెండవది, ఉద్యోగం కంటే స్వయం ఉపాధి మేలన్న ఆలోచన నీ మనో పరిపక్వతను చాటుతోంది. అది కలగడానికి కారకులెవరు? ఈ ఎక్స్ఛేంజేనంటే కాదనగలవా? ఇకపోతే ఈ ఆఫీసు చుట్టూ తిరగడం వల్ల నాలాంటి వాళ్ళతో కొత్త పరిచయాలు, స్నేహాలు ఏర్పడ్డాయి నీకు.... నువ్విక్కడ నమోదు చేసుకుని ఉండకపోతే ఇన్ని ప్రయోజనాలు చేకూరేవా నీకు?''

మ్యాజిక్ లాంటి ఆ లాజిక్‌కి దిమ్మెరపోయిన జోగారావు జుట్టు పీక్కున్నాడు. ఆ తరువాత అక్కడ్నుంచి అదృశ్యమయిపోయి ఓ నేషనలైజ్డ్ బ్యాంక్‌లో డబ్బున పడ్డాడు లోకల్ ఎమ్మెల్యేతో సహా!

"మా వాడు చదువుకున్న మూర్ఖుడు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలో నమోదుచేస్తే ఉద్యోగాలు వస్తాయనుకుని లైఫ్‌లో ఐదేళ్ళు వృథా చేసుకున్న అమాయకుడు. ఇప్పుడు బుద్ధొచ్చిందట! స్వయంగా వర్క్‌షాపేదో పెట్టుకుని ప్రభుత్వపు భారం తగ్గిస్తానంటున్నాడు. ఇతనికి లోనివ్వక తప్పదు'' అన్నాడు ఎమ్మెల్యే బ్యాంక్ మేనేజర్‌తో పబ్లిగ్గా. ఆ తరవాత ప్రైవేటుగా అతని చెవి కొరికాడు.

ఫలితంగా స్వయం ఉపాధి పథకం కింద యాభై వేల లోన్ శాంక్షన్ అయింది జోగారావుకి. ఏనుగు అంబారీ ఎక్కినంత సంబరపడిపోయాడు అతను. అయితే సొమ్ము చేతికొచ్చే సరికి ఆ సంబరం కాస్తా అరవై శాతానికి పడిపోయింది మార్కెట్‌లో షేర్లలా. కారణం, అతనికి దక్కింది ముప్పయ్ వేలే మరి! మిగిలింది ఏ పాళ్ళలో పంపకాలు జరిగిందో తనకనవసరం అనుకున్నాడు. దక్కిందాంతోనే 'వర్క్‌షాప్' ఆరంభించాడు.

ఏడాది తిరిగాక హఠాత్తుగా బ్యాంకు అధికారి తనిఖీకి వచ్చాడు. ఓ చిన్న ఇరుకు గది. గది బయట వ్రేలాడుతోన్న సైన్‌బోర్డు చూసి అతని భృకుటి ముడిపడింది. లోపలి వాతావరణం చూసి డంగైపోయాడు.

ఆ గదిలో ఓ పెద్ద పాత టేబులూ, దానికిరువైపులా పొడుగు బల్లలూ ఉన్నాయి. ఆ బల్లలపైన అర డజను మంది వ్యక్తులు కూర్చున్నారు. టేబుల్‌మీద పాతవి ఆంగ్ల నవలలు కొన్ని కుప్పలుగా పడి ఉన్నాయి. ఆ వ్యక్తులు ఎవరికి కావలసిన పుస్తకాలు వారు ఎంచుకుని చదువుతూ, వంచిన తలలు ఎత్తకుండా వాటిలోంచి ఏవో సీరియస్‌గా నోట్‌బుక్స్‌లో రాసుకుంటున్నారు.

అదంతా గమనించిన బ్యాంక్ అధికారి, జోగారావునుద్దేశించి, "నీ వర్క్‌షాపెక్కడ?'' అని




"డాక్టర్" ఎప్పుడు గొల్లుమంటాడు?

తన హాస్పిటల్ ప్రక్కనే "కట్టెల డిపో" పెట్టినప్పుడు!

✳ ✳ ✳

"ఇంకుడు గుంటలు" దేనికి?

జారిపడి "స్నానం" చెయ్యడానికి!

✳ ✳ ✳

"కుస్తీ పోటీలు" ఎందుకు?

"ఎముకల ఆస్పత్రులు" కళకళలాడటానికి!

✳ ✳ ✳

"ఉపవాసం" రోజున "పళ్ళు" తినడం దేనికి?

"ఒళ్ళు" గట్టిపడటానికి!

✳ ✳ ✳

ప్రతి మనిషికీ "కూడు"-"గూడు"-"గుడ్డ" లోటు లేకపోతే?

ఊళ్ళోని "గుడి తలుపులు" ఎప్పుడూ మూసే ఉంటాయి!

✳ ✳ ✳

మనుషులకు కళ్ళ వెంట "నీళ్ళు" ఎప్పుడు కారతాయి?

ఎదుటివాడి "బాగు" చూసినప్పుడు!

✳ ✳ ✳

"పైసా" కూడా "పెట్టుబడి" లేని వ్యాపారమేది?

"దొంగతనం"!

✳ ✳ ✳

"మోజు" ఎప్పుడు తీరిపోతుంది?

పాతబడిపోగానే!

✳ ✳ ✳

"పహిల్వాన్"ను కట్టుకొన్న "భార్య" ఎప్పుడు "కన్నీళ్ళు" పెట్టుకొని "గోల" పెడుతుంది?

రెండు పూటలా "గుండిగ"లతో "అన్నం" వారుస్తున్నప్పుడు!

✳ ✳ ✳

ఉద్యోగి "విషాదగీతం" ఎప్పుడు పాడతాడు?

నెలలో "ఆఖరువారం" మొదలవ్వగానే! ❀

అడిగాడు.

"అదేమిటిసార్ అలా అడిగేశారు? బయట సైన్‌బోర్డు చూళ్ళేదూ?" అన్నాడు జోగారావు నొచ్చుకుంటున్నట్లుగా. "ఉభయ భాషల్లోనూ రాయించాలనే కథల కార్ఖానా... రైటర్స్ వర్క్‌షాప్... అని!"

"వాట్ డు యూ మీన్?" అన్నాడు అధికారి ఆశ్చర్యపోతూ.

"ఇదేం వర్క్‌షాపు?"

"సార్! వర్క్‌షాపు పెట్టుకోవడానికి నాకు లోన్ ఇచ్చారు మీరు. ఏ వర్క్‌షాప్ అని మీరు అడగనూ లేదు, నేను చెప్పనూ లేదు" బదులిచ్చాడు జోగారావు.

"నాన్సెన్స్!" అన్నాడు అధికారి మండిపడుతూ.

"ఎవరు వీళ్ళంతా?"

"నిదానంగా ఆలోచిస్తే ఇందులో బోలెడంత సెన్సు కనిపిస్తుంది సార్! రైటర్స్ వర్క్‌షాపు పెట్టాను నేను. ఈ పుస్తకాలు నా మెషినరీ. వీళ్ళంతా నా కష్టమర్సు..." తాపీగా వివరించాడు జోగారావు.

"పేవ్‌మెంట్ మీద చవగ్గా దొరికే తాతల కాలం నాటి పాత పుస్తకాలను సేకరించి లైబ్రరీ తయారుచేశాను. ఓవర్‌నైట్ రచయితలు కావాలనుకునే ఔత్సాహికులెందరో ఇక్కడి కొస్తారు. ఐడియాల కోసం పాత పుస్తకాలను మధిస్తారు. ఇక్కడ కొత్త కథలు, నవలలూ, సినిమాలకు, టీ.వి. సీరియల్స్‌కు సబ్జెక్టులు తయారవుతాయి. ఆ సౌకర్యం కలిగించినందుకు వారివద్ద ఫీజు వసూలు చేస్తాను నేను... ఇది ఓ కథల కార్ఖానా! రైటర్స్ వర్క్ షాపు!"

"రియల్లీ...?!" విస్తుపోయాడు అధికారి.

"ఔన్సార్! మరో చిత్రమేమంటే కొత్తవారే కాక లబ్ధ ప్రతిష్ఠులైన పాత రచయితలు కూడా నా వర్క్‌షాపులో థాట్స్ వెదుక్కోవడం నాకెంతో గర్వకారణంగా ఉంటుంది" కాలర్ ఎగరేశాడు జోగారావు.

"ఈ వర్క్‌షాపు వల్ల బాగానే గిట్టుబాటవుతోందంటే, ఇది ఎంతగా పాపులర్ అయ్యిందో ఆలోచించండి. త్వరలోనే మీ లోన్ మొత్తమంతా వడ్డీతో సహా తీర్చేయాలనుకుంటున్నాను!"

"బట్, దిసీజ్ చీటింగ్! ఔట్‌రైట్ ఫ్రాడ్!" అన్నాడు అధికారి తేరుకుని.

జోగారావుకి రోషం వచ్చింది. "మరి మీ బ్యాంక్ చేసిందేంటి సార్? యాభైవేలకు లోన్ శాంక్షన్ చేసి ముప్పయ్ వేలు చేతిలో పెట్టడాన్ని ఏమంటారు? ముష్టి ముప్పయ్ వేలతో ఏ వర్క్‌షాపు పెడతాననుకున్నారు... పెట్టమన్నారు?" కించిత్తు ఆవేశంగా అన్నాడు.

ఆ అధికారి మరక్కడ నిల్చుంటే ఒట్టు! ❀